# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు : 10




2

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీపీఎం ధర్నా

బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న తెలంగాణా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చెయ్యాలి

బీసీ రిజర్వేషన్లకు మతం రంగు పూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పుతాం

సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి

## విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి

ప్రపంచ దేశాల్లో బ్యాలెట్ పద్ధతి

మంత్రి వివేక్ వెంకటస్వామి..



వార్త 2లో



## దొంగతనం కేసును చేదించిన పోలీసులు

2

24 గంటల వ్యవధిలోనే దొంగ అరెస్ట్

సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు

5

## గ్రామాల్లో పడకేసిన అభివృద్ధి

నిధులు లేవని చేతులెత్తేస్తున్న కార్యదర్శులు ..వర్షాకాలంలోనూ తప్పని నీటి ఎద్దడి

వీధి లైట్లు లేక అంధకారంలో గ్రామాలు..రోడ్ల పైనే పారుతున్న మురికి నీరు

దిగ్నూర్ గ్రామంలో తాగునీరు లేక అల్లాడుతున్న గ్రామస్తులు





## సైబర్ నేరాలపై అవగాహనే ఆయుధం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అభివృద్ధి చెందిన సమాజంలో సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తత తప్పనిసరి

తెలియని వారికి ఓటిపి లు తెలియజేయవద్దు

వార్త 5లో



## జీవో 282ను తక్షణమే రద్దు చేయాలి

నాలుగు లేబర్ కోడ్‌లను విరమించుకోవాలి

టియుసిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్

2లో

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీపీఎం ధర్నా

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న తెలంగాణా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చెయ్యాలి

### బీసీ రిజర్వేషన్లకు మతం రంగు పూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పుతాం

### సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి

**మంచిర్యాల, 10, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

బిసిలకు చెందిన పలు సంఘాలు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్నా, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు .సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా మంచిర్యాల కేంద్రంలోని డా.బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం జిల్లా కమిటీ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలు ప్రజా సంఘాలు, నాయకులు మద్దతుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా "మేమెంతో మా వాటా అంతా కావాలని" బీసీలు అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నారని,తమకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్లు అమలు చెయ్యాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం,కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరడం జరిగింద న్నారు . బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు కాకుండా, చట్టబద్ధత రాకుండా మోడీ మొండి వైఖరినే ఇక్కడ అవలంబిస్తున్నారని ఆరోపించారు . పైగా మతం రంగు అద్ది బీసీలకు రిజర్వేషన్లు రాకుండా చేయడం కోసం కుట్రలు చేస్తూ మాట్లాడుతున్నారన్నారు .అణగారిన అట్టడుగు వర్గాలైనవారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లోనే సమాన హక్కుల కల్పించడం జరిగిందని, వాటిని అమలు జరపడానికి బీజేపీ పార్టీ కి ,కేంద్ర ప్రభుత్వానికి,నాయకులకు వచ్చిన కడుపునొప్పి ఏమిటని అడుగుతున్నామని, మనుధర్మ శాస్త్రం ప్రకారం బీసీలు సూత్రలతో సమాన మని చెప్తున్న బిజెపికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుంద న్నారు . బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చ కుండా కాలయాపన చేయడం మానుకొని బీసీలు కోరుతున్న రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేస్తున్నామని, లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పుట్ట గతులు లేకుండా చేస్తూ, పాతాళ లోకంలోకి తెలంగాణ ప్రజలు బీజేపీని పాతి పెట్టడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, బీసీ మేధావుల ఫోరం నాయకులు కనుకుంట్ల మల్లన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి రాజు,ప్రేమ్ కుమార్, సింగరేణి కాంట్రాక్టు కార్మికు ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ,శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు రత్నవేని, ఇతర సామాజిక సంఘాల నాయకులు కాసిపేట రాజేశం,రామ్ చందర్, వెంకన్న,నిర్మల,పెద్ద లచ్చన్న, చందర్, రాజేందర్ ఎస్ సిఐయు నాయకులు సుధాకర్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జీవో. 282 ను తక్షణమే రద్దు చేయాలి

### నాలుగు లేబర్ కోడ్ లను విరమించుకోవాలి

### టియుసిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్

**మంచిర్యాల, 10, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

పని గంటల పెంపు జీవో 282 ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని , నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రబుత్వం విరమించుకోవాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ ) మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ డిమాండ్ చేశారు .మంచిర్యాల జన్మభూమి నగర్ లో ఆదివారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ ) మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశాన్ని అధ్యక్షుడు మోర ప్రభాకర్ అధ్యక్షతన. నిర్మించారు . జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ మాట్లాడుతూ, భవన ఇతర నిర్మాణ రంగాల కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని , హమాలి మోటార్రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు, కార్మిక వర్గానికి కనీస పెన్షన్ 9 వలు , పని గంటల పెంపుకు వ్యతిరేకంగా.మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఈనెల 2%వా% న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు . రాష్ట్ర అసెంబ్లీ లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ తీర్మానించాలని, కార్మిక వర్గానికి. సామాజిక భద్రత కల్పించాలని, ఈఎస్ ఐ, పిఎఫ్ సౌకర్యాలను అమలు చేయాలన్నారు . మున్సిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, కేజిబివి మోడల్ స్కూల్, ప్రభుత్వ రంగ సంస్థలలో. కాంట్రాక్ట్. అవుట్సోర్సింగ్. ఉద్యోగులకు పి ఆర్ సి నివేదిక ప్రకారం బేసిక్ ను నిర్ణయించాలన్నారు . హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, భవన ఇతర నిర్మాణరంగా కార్మికులకు. ప్రమాద బీమా పెంచాలని, ప్రవేట్ ఇన్సూరెన్స్ కార్మికులకు అప్పగించడానికి విరమించుకోవాలని,ఆటో కార్మికు లకు సంవత్సరానికి 12 వేల హామీని తక్షణమే అమలు చేయాలని, బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన వృత్తి ఇవ్వాలన్నారు . సింగరేణి బొగ్గు గనుల్లో ప్రవేట్కరణ నిలిపివేయాలన్నారు 20 న. కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో సంఘటిత ,అసంఘటిత, రంగాల కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాప్పిడి మల్లేష్, ముంజం పల్లి సది సహా కార్యదర్శులు. పి మల్లేష్. ఎన్ రమేష్.. జిల్లా కమిటీ సభ్యులు. చదువుల దేవయ్య, పాల్గొన్నారు.

# దొంగతనం కేసును చేదించిన పోలీసులు

### 24 గంటల వ్యవధిలోనే దొంగ అరెస్ట్

### సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు

**రామకృష్ణాపూర్, ఆగస్టు 10(ప్రజాజ్యోతి):**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.2025 ఆగష్టు 08 న రామకృష్ణాపూర్ పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు ఉదయం (2025ఆగష్టు 09) న లేచి చూసేసరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబార్ కిషోర్ ఝా, ఐపీఎస్ (డీఐజీ)ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా, దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. 2025 ఆగష్టు 10 న అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా, బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.విచారణలో నిందితుడు 2025 ఆగష్టు 09న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు.నేరస్తుడు జాడి సురేష్ 28 సంవత్సరాలు మంచిర్యాల కు చెందిన వాడుగా నిందితుడిపై గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు.పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించారు.

ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి – బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ, కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది. నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇది మీ భద్రతకే కాక, సమాజ భద్రతకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయని నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలని ఆయన ప్రజలను కోరారు.కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, సిబ్బంది జంగు, అందజేశారు.

# విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి

**మందమర్రి , ఆగష్టు 10 ( ప్రజాజ్యోతి):**

కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పట్టణంలోని బి ఒకటి కాంగ్రెస్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల పై పురోగతి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పై పంచాయతీ రాజ్, మున్సిపల్, రెవిన్యూ అధికారులతో ఆదివారం రెండున్నర గంటల పాటు సమావేశం సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం వివిధ అంశాలు పై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దశాబ్దం పాటు అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదు అన్నారు. విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 వేల టీచర్స్ పోస్టులు భర్తీచేశాం అని అన్నారు. నియోజకవర్గంలో రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకువచ్చాం అని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో మౌలిక సదుపాయాలు బాగుచేసుకున్నాం అని ఈ విద్య సంవత్సరం డెబ్బై శాతం ప్రవేశాలు పెరిగాయని అన్నారు. సింగరేణి సంస్థ పాల్గొనేలా ముఖ్యమంతి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అత్యవసరంగా రక్తం ఎక్కిస్తే ప్రాణాలను కాపాడవచ్చు

## డాక్టర్ కుదుషా

## చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## 48 మంది రక్త దాతల నుండి రక్తం సేకరణ






**మంచిర్యాల/చెన్నూర్, 10, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల సౌజన్యంతో చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిభిరాన్ని 11 గంటల నుంఛి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించినట్లు మంచిర్యాల జోన్ ఛైర్పర్సన్ చెన్నూరు లయన్స్ క్లబ్ ఎక్సటెన్షన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ కుదుషా పాల్గొని మాట్లాడారు.రక్త దానం చేయడం వల్ల సమాజానికి చాలా మేలు జరుగుతుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అత్యవసరంగా రక్తం ఎక్కించడం వల్ల వారి ప్రాణాలు కాపాడవచ్చుని అన్నారు . ప్రసవ సమయంలో తల్లి,శిశువు ప్రాణాలను కాపాడవచ్చుని, తలసేమియా వ్యాధి గ్రస్తులకు ప్రతీ మూడు నెలలకు తప్పనిసరిగా రక్తం అవసరం అవుతుందని ,రక్త దాతలకు రక్తం దానం చేయడం వలన కాలేయ, గుండె, బి పి, షుగర్, క్యాన్సర్, లుకేమియా, పాలిస్తేమియా వంటి వ్యాధులు రావని , పైగా రక్త దాతలు సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవిస్తారన్నారు . రక్త దాన శిభిరం ఏర్పాటు చేసినందుకు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు జాడి తిరుపతి, వారి బృందానికి అభినందలు తెలిపారు . ఇలాంటి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు యువత మరింత ముందుకు రావాలన్నారు .ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల చైర్మన్ గౌరవ అతిథిగా లయన్ కంకణాల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క రక్తదాత నుంఛి సేకరించబడిన రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చున్నారు .చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి రక్త దాతలకు పండ్లను సమకూర్చిన ఆర్య వైశ్య జై వాసవి వ్యవస్థాపకులు టిఎల్ సుధాకుమార్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, చెన్నూరు లయన్స్ క్లబ్ సభ్యులకు, రక్త దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ మాదాసు కిష్టయ్య, లయన్ బల్ల పోచన్న, కాప్స ప్రతాప్ సింగ్, బొల్లంపల్లి నాగరాజు, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాస్, నాతంగారి సత్యనారాయణ, పుట్ట కొండయ్య, పుట్ట శ్రీనివాస్, మంచాల వెంకన్న, ఉప్పులపు శ్రీధర్, కాసుల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

**మంచిర్యాల, 10, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**




మంచిర్యాల పట్టణంలోని హై లైఫ్ ఫంక్షన్ హాల్ ఆదివారం లో మంచిర్యాల జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె. రాజేందర్, ఎం.వినోద్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వ హించారు . ఈ ఎన్నికలు 250 మంది కెమిస్టుల సమక్షంలో జరుగగా మోటూరి చంద్రశేఖర్ ను అధ్యక్షులుగా, పొగరు సుధాకర్ ను ప్రధాన కార్యదర్శిగా, గుడెల్లి రాజేంద్రప్రసాద్ ను కోశాధికారిగా ఎన్నుకున్నారు .అనంతరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పట్టణ కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. తొగరు సుధాకర్ ను అధ్యక్షులుగా,మోటూరి అశోక్ ను ప్రధాన కార్యదర్శిగా, టి.చంద్రశేఖర్ ను కోశాధికారి గా, చొక్కారపు శ్రీనివాస్ ను గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో జిల్లాలోని అన్ని మండలాల నుంఛి సోదరులు హాజరయ్యారు.

# రైతులకు ఎరువులు అందించండి

## పెద్దింటి పున్నం, బీజేపీ కోటపల్లి మండల సీనియర్ నాయకుడు

**ప్రజాజ్యోతి ఆగస్టు 10 (చెన్నూరు)**

మంత్రివర్యా మొద్దు నిద్రను వీడి తమ నియోజకవర్గంలోని రైతులకు ఎరువుల అందించాలని కోటపల్లి మండల బీజేపీ సీనియర్ నాయకుడు పెద్దింటి పున్నం సూచించారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున కోటపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరుపై పున్నం మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం సబ్సిడీ ఎరువుల నిమిత్తం అందించిన దాదాపు 40వేల కోట్ల రూపాయలను దోచుకొని నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత విపరీతంగా ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న మంత్రివర్యులు సైతం రైతుల సమస్యలను పట్టించుకోకుండా రైతుల ఉసురు తీస్తున్నారని, ఇప్పటికైనా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అధికార యంత్రాంగం ఎరువుల కొరతపై దృష్టి సారించి రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని, లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల ముందు ఎండగడతామని పున్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బీజేపీ వైస్ ప్రెసిడెంట్ పెద్దింటి లచ్చన్న, జనరల్ సెక్రటరీ కందుల వెంకన్న, కార్యదర్శి దుర్గం సంధ్య, బూత్ అధ్యక్షుడు రాళ్లబండి శ్యాం సుందర్, సీనియర్ నాయకులు సేగం చంద్రయ్య, దుర్గం నర్సింహులు పాల్గొన్నారు.



# అడ ప్రాజెక్టు కుడి కాల్వను పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ నాయక్

**వాంకిడి ఆగస్టు 10(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండలం లోని. చిన్న వాంకిడి గ్రామ పరిధిలో కొమురం భీం అడా ప్రాజెక్టు కుడి కాల్వ గత వారం రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు చిక్లి వాగుకు సమీపంలో వంతెన పక్కన అనుకొని కాలువకు గండి పడింది తెలుసుకున్న ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ నాయక్ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ తో కలిసి ఆదివారం పరిశీలించరు వారు మాట్లాడుతూ ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్తామాని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో

మాజీ నియోజక వర్గ అధ్యక్షులు దుర్గం జీవన్,మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ పేంటు. దీపక్ ముండే. నిజం. నాగ్ రాజు. గణేష్. సురేష్. సాయి. ధర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ ఎన్నికలు

## అధ్యక్షుడిగా ధరావత్ పంతుల నాయక్

**జైపూర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**

సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (రిజి. నం. 7856/2001) నూతన కేంద్ర కమిటీ ఎన్నికలు ఆదివారం గోదావరిఖని ఏరియాలోని భవాని గార్డెన్లో జరిగాయి. అధ్యక్ష పదవికి ధరావత్ పంతుల, భూక్య రాందాస్ పోటీపడగా, మొత్తం 54 ఓట్లు పోలయ్యాయి. ఇందులో ధరావత్ పంతుల 44 ఓట్లు, భూక్య రాందాస్ 10 ఓట్లు సాధించగా, ధరావత్ పంతుల 34 ఓట్ల మెజార్టీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.జనరల్ సెక్రటరీగా 11 ఏరియాల కమిటీ సభ్యుల ఏకగ్రీవ అంగీకారంతో భూక్య నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్గా ఆంగోత్ భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా గూగుల్లో దశరథ్, కొత్తగూడెం రీజినల్ వైస్ ప్రెసిడెంట్గా రామసింగ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా భూక్య వెంకట్రావు, భూక్య కృష్ణ, ట్రెజరర్గా మాలోత్ రాంబాబు, రామగుండం రీజన్ జాయింట్ సెక్రటరీగా వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు 11 ఏరియాల ఏరియా కమిటీలు, సెంట్రల్ కమిటీ సభ్యులు, లైజన్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ అధ్యక్షత ఆంగోత్ భాస్కరరావు వహించగా, లైజన్ ఆఫీసర్లుగా కారం పద్మ (ఆర్జీ-1), లావుడియా వినయ్ (ఆర్జీ-3), బాబు (మందమర్రి), సతీష్ (మణుగూరు) పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికైన కొత్త కమిటీ పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుందని అధికారులు తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ లో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్న ధరావత్ పంతుల భారీ మెజారిటీతో సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన నేపథ్యంలో పలువురు అధికారులు ఆయనకూ అభినందనలు తెలియజేశారు.



# స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న కిరిడి రోడ్డు మాత్రం మంజూరు కాలేదు

**యుగాలు మారిన తరాలు మారిన పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన కిరిడి రోడ్డు మాత్రం మారలేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రోడ్డు మంజూరు అవుతుందేమో అని ప్రజలు ఓటు వేసిన మారినే లేదు**



**వాంకిడి ఆగస్టు 10(ప్రజాజ్యోతి )**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడి గ్రామంలో ప్రజలు రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు, ఈ ఆగస్టు 15 తారీకు వస్తే స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతుంది కానీ యుగాలు మారాయి తరాలు మారాయి పాలకులు మారారు ప్రభుత్వాలు మారాయి కానీ కిరిడీ ప్రజల తలరాతలు రోడ్డు సమస్య మారలేదు, అనేక సందర్భంలో అధికారులకు కలెక్టర్లకు పాలన ప్రజాప్రతినిధులకు వినతిపత్రం ద్వారా విన్నవించిన పాదయాత్రలు చేసిన పట్టించుకునే నాధుడే లేకపాయే గత ప్రభుత్వాలు చేయలేదు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గెలిస్తే కిరిడి ప్రజల సమస్యలు మారుతాయి రోడ్డు మంజూరు అవుతుంది అనుకుంటే ఈ ప్రభుత్వం కూడా కిరిడి గ్రామానికి రోడ్డు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు, 1.5 కిలోమీటర్ల దూరం రోడ్డు గ్రామానికి ఆనుకొని ఉంటుంది అందులో ఒక పెద్ద ఒర్రె వస్తుంది అధిక వర్షాలు వస్తే కనీసం అంబులెన్స్ కూడా పోనీ పరిస్థితి. ఒర్రె ఉప్పంగిపోతుంది, వంతెన లేక రైతుల పొలాల్లో పంట నష్టం జరుగుతుంది, ఇంత సమస్య ఉన్న ప్రజాప్రతినిధులు పాలకులు పట్టించుకోవడం లేదు కానీ గ్రామ ప్రజల ఓట్లు అవసరానికి మాత్రం అడుగుతారు, ఓడ్డెక్కే వరకు ఓడ మల్లన్న ఒడ్డు దిగాక బోడ మల్లన్న అన్నట్టు పాలకుల పనితీరు ఉంది దానికి తోడు జిల్లా అధికారులు కూడా పట్టించుకోవడం లేదు, వర్షాకాలం రోడ్డు మొత్తం బుడదమయంతో నిండి గుంతలలో నీరు చేరి ప్రజలు వెళ్లడానికి ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ అధికారి మండల పరిషత్తు అధికారులు జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదు, పాలకులు గ్రామ దరిదాపుల్లో కూడా రావడం లేదు, వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామ ప్రజలు వారికి సరైన బుద్ధి చెబుతారు, గ్రామానికి రోడ్డు నిర్మాణం చేయకుంటే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ హెచ్చరిస్తున్నాము, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ నాయకులు వడ్లూరి మల్లేష్. పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులకు ఘన సన్మానం...




**వాంకిడి,ఆగస్టు 10(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్ ను కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా వాంకిడి మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మాట్లాడుతూ జీవన్ గత పది సంవత్సరలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం సేవలు చేస్తు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చెస్తు ప్రజల మానానలు పొదుతు కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం శ్రామిస్తున్నారు వారికీ ఘన సన్మానం చేశారు అన్ని వారు పేర్కొన్నారు.

# లాభాల ప్రకటనపై గుర్తింపు సంఘం యాజమాన్యం మౌనమెందుకు

**ప్రతిపక్షంగా విమర్శించడం కాదు,**

**మీ బాధ్యతను గుర్తు చేస్తున్నాం**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్-సిఐటియు**

**రామకృష్ణాపూర్, ఆగస్టు 10(ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మందమరి ఏరియా ముఖ్య కార్యకర్తలకు సేఫ్టీ తో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి.రాజేందర్ లు మాట్లాడుతూ ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉండే యాజమాన్య వైఖరి సరికాదని గుర్తింపు సంఘం ఈ విషయంలో మిన్నకుండడం సరైనది కాదని వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.తాము గతంలో జూలైలో ఇప్పిచ్చామని గొప్పలు చెప్పే నేటి నాయకులు ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉన్న యాజమాన్యాంపై ఒత్తిడి తేకుండా మిన్నకుండడం వెనక ఆంతర్యమేమిటో చెప్పాలని, గత సంవత్సరం లాభాలు ప్రకటించిన తీరుపై కార్మికులు గుర్రుగా ఉన్నారని, ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, క్రింది స్థాయి గెలిచిన సంఘం నాయకులు కార్మికులకు ఏమి చెప్పాలో తెలియక సతమవుతున్నారన్న సంగతి తెలుసుకోవాలన్నారు. ఇటీవల గుర్తింపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలిసి స్ట్రక్చర్ సమావేశాలపై సర్క్యులర్లు ఇవ్వమని అడిగామంటున్నారే తప్ప లాభాలపై ప్రకటన చేయక పోవడం సరికాదన్నారు. ప్రతిపక్షాలుగా సేఫ్టీ కమిటీలపై ప్రశ్నిస్తే యువతకు ప్రాధాన్యం ఇవ్వద్దంటున్నారంటూ తప్పుడు మాటలు మాట్లాడే నాయకులు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎందుకు యువతకు ప్రాధాన్యత కల్పించలేకపోయారో చెప్పాలని, సేఫ్టీ కమిటీలలో అనుభవజ్ఞులు ఉన్నప్పుడే వారి అనుభవంతో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యానికి సూచనలు ఇచ్చే అవకాశం ఉన్నదన్న సంగతి తెలుసుకోవాలన్నారు. ప్రతిపక్షాలుగా మీరు ఇచ్చిన ఎన్నికల హామీలను ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే మీపై ఒత్తిడి తెస్తామని అందులో భాగంగానే ఇటీవల కమిటీల పై ఒత్తిడి చేస్తే తప్పని పరిస్థితుల్లో యాజమాన్యాన్ని మీరు అడిగిన సంగతి గుర్తుంచుకోవాలని, సంవత్సరంన్నర గడిచిన ఇప్పటికి మేనిఫెస్టో హామీలు అమలు చేయలేక పోతున్నారన్నారు. స్వయానా మీ అధ్యక్షులు బాట బూట్లు విషయం మాటలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు వేరే కంపెనీ బూట్లు ఇస్తున్న పట్టించుకోవడంలేదని, నాణ్యమైన రక్షణ పరికరాలు కావాలని అడుగుతున్నామని ఇంకెంతకాలం గడుపుతారని అన్నారు. బూర్జువ యూనియన్ల వలె కాకుండా వామపక్ష యూనియన్ గా కార్మిక సమస్యలపై నిక్కచ్చిగా యాజమాన్యంతో పోరాడాలని ఓడిన సంఘాలను విమర్శించడం కాదన్న సంగతి గుర్తు ఎరగాలని, కార్మికుల్లో మీ ప్రభావం తగ్గుతున్నదని, తోటి సోదర సంఘంగా మీ బాధ్యతను ఎల్లవేళలా గుర్తు చేస్తూ మీ చేత పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ.ఐలయ్య, అలవాల.సంజీవ్, వివిధగనుల ముఖ్య నాయకులు జడల.ప్రవీణ్, ఆగిడి.రాజ్ కుమార్, నాగవెల్లి.శ్రీధర్, ధనిశెట్టి.సురేష్, బద్రి.ఆదర్శ్, లింగాల.రమేష్, మాహమ్మద్.తాజుద్దీన్, నాగరాజు లు పాల్గొన్నారు.




# కోవలక్ష్మి వెంటనే శ్యామ్ నాయక్ కు క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్ టి సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్**

**ఖానాపూర్ ఆగస్టు 10( ప్రజా జ్యోతి )**



ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో ప్రభుత్వ నిర్వహించిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ ని అవమానించిన ఎమ్మెల్యే పై చెర్య తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఎమ్మెల్యే కోవా లక్ష్మి తీరు గమనించినట్లయితే ఒక గిరిజన ఎమ్మెల్యే అయి ఉండి తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల లంబాడి గిరిజనుల కోసం చేస్తున్న అభివృద్ధిని చూడలేక దొరల పార్టీలో పనిచేసి దొరల లాగా ప్రవర్తించడం అలవాటయిపోయి ప్రజా ప్రభుత్వంలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రజల కోసం ప్రశ్నించినందుకు శ్యామ్ నాయక్ ని ప్రభుత్వ అధికారుల ముందు అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమ న్నాం ు వెంటనే శ్యాం నాయక్ కి క్షమాపణచెప్పాలని చెప్పకపోతే ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

**గడువులోగా రైతు బీమా నమోదు చేసుకోవాలి**

**మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్**

**ఖానాపూర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి )**



ఖానాపూర్ మండల పరిధిలో ఈ సంవత్సరం జూన్ 5 వరకు కొత్త పట్ట పాస్ బుక్ పొందిన రైతులు ఈ నెల 13 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఖానాపూర్ మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్ తెలిపారు. రైతు భీమ 2025 అర్హత కోసం రైతు వయస్సు 18 నుండి 59 సంవత్సరాలు కలిగి ఉండాలని అన్నారు సంబంధిత రైతే వచ్చి దరఖాస్తు చేసుకోవాలని రైతు భీమ దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్ట పాస్ బుక్ జిరాక్స్,నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకి అందజేయాలని కోరారు. రైతు భీమ దరఖాస్తుకు చివరి ఆగస్టు 13 వరకేచేసుకోవాలని ఇంతకముందు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్ళీ చేసుకొనే అవసరం లేదని వ్యవసాయ అధికారి జగదీశ్వర్ వివరించారు

# సైబర్ నేరాలపై అవగాహననే ఆయుధం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**అభివృద్ధి చెందిన సమాజంలో సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తత తప్పనిసరి**

**తెలియని వారికి ఓటిపి లు తె లియజేయవద్దు**

**తెలియని లింకులు, అప్లికేషన్ లు మొబైల్స్ లో వినియోగించ వద్దు**

**సోషల్ మీడియా ద్వారా ప్రకట నలతో అప్రమత్తంగా ఉండాలి**

**సైబర్ నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది**

**ఈవారం జిల్లాలో 21 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదు**

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)**

సైబర్ నేరాల పట్ల అవగాహన అప్రమత్తతనే ఆయుధంగా వ్య వహరిస్తుందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ పేర్కొ న్నారు. ప్రస్తుత సమాజం అభి వృద్ధి చెందింది డిజిటల్ ట్రా న్సాక్షన్స్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది. దానికి త గ్గట్టుగా ప్రజలు నూ తన సాం కేతిక పరిజ్ఞానం పని చేసే విధా నాన్ని నేర్చుకొని వినియోగించే పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు. అనవసరంగా తెలి యని వారికి ఓటిపి నంబర్లు తె లియజేయ కూడదని సూచిం చారు. ముఖ్యంగా వాట్సాప్ ల లో సోషల్ మీడియాలో తెలి యని లింకులను మొబైల్ అప్లి కేషన్లను మొబైల్ ఫోన్లలో డౌన్లో డ్ చేసుకో కుండా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ జరి గి మోసపోయామని గ్రహించిన వెం టనే గంట వ్యవధిలో జాతీ య సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా %ఒఒ. ఒఎవతీఒతీఅఎవ.స్త్రశీఱ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ హావర్ అ నగా గంటలోపు ఫిర్యాదు చేస్తే బాధితులు పోగొ ట్టుకున్నటు వంటి డబ్బులను ఎక్కువ శా తం డబ్బులను తిరిగి రాబట్టే అవకాశం ఉన్నందున గంట లోపు ఫిర్యాదు చేయాలని సూ చించారు. ముఖ్యంగా సైబర్ నందు ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో చలామణి అవుతున్న నేరాలు, సోషల్ మీడియాలో బిజినెస్ ఆఫర్లు అంటూ, సోష ల్ మీడియాలో స్టాక్ మార్కెట్ ఫ్రాడ్లు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించా లి అనే ఆలోచనతో యువత మోసపోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత నే లక్ష్యంగా చేసుకొని సైబర్ నే రగాళ్లు ఆన్లైన్లో వర్క్ ఫ్రం హోం అంటూ నూతన పద్ధతులను వినియోగిస్తూ ప్రజలనుమోసం చేస్తున్నారని తెలిపారు. అప్ర మత్తతతో ఉంటూ కష్టపడి చ దివి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యో గాలను సంపాదించి లేదా ఆ ధునిక పద్ధతిలో వ్యాపారం,వ్య వసాయం నిర్వహిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపా రు.

**ఈవారం ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.**

ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన యు వకుని ఇన్ స్టాగ్రామ్ లో బిజినె స్, ఇన్వెస్ట్మెంట్ పేరుతో విడు తలవారీగా ఒక లక్షా 15 వేల రూపాయలను మోసం చేసిన ఫిర్యాదు అందింది. భీంపూర్ మండలంలోని ఒక వ్యక్తికి తె లియని అప్లికేషన్లను డౌన్లోడ్ చేసుకోవడం వల్ల వాట్సప్ లో సైబర్ నేరగాళ్లు హ్యాకింగ్ చేసి తన మిత్రులకు డబ్బులు అవ సరం ఉందంటూ ఎరవేసి మో సం చేసిన ఘటనలో 15000 మోసపోయిన బాధితుడు ఫి ర్యాదు చేయడం జరిగింది. ఆ దిలాబాద్ టు టౌన్ పరిధిలోని ఒక బాధితునికి ఆన్లైన్ షాపిం గ్ అప్లికేషన్ మీ షోలో వ్యాపా రం అంటూ తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపా దించవచ్చని ఎరచూపి 6200 0 మోసం చేయడం జరిగిందని ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఒక బా ధితునికి వాట్సాప్ లో తెలియ ని లింకులు అప్లికేషన్లను డౌ న్లోడ్ చేసు కోవడం వల్ల మొబై ల్ ఫోన్ కు బాధితునికి సంబం ధించిన ఫోటోలను మార్ఫింగ్ చేసి బెదిరించడంతో ఫిర్యాదు చేయడం జరిగింది. బోథ్ లో ఒ క యువకునికి లోన్ అప్లికేషన్ ద్వారా తక్కువ సమయంలో లోన్ ప్రాసెస్ చేసి తక్కువ ఇం ట్రెస్ట్ తో లోనూ అందజేస్తామని మోసం చేసి బాధితుని వద్ద నుండి 26750 రూపాయలను తస్కరించడం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యు నో అప్లికే షన్ అప్డేట్ అని చె ప్పి వాట్సాప్ లో మెసేజ్ ను డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా మొబైల్ ఫోన్ సైబర్ నేరాచేతి లోకి వెళ్లి దాదాపు 50 వేల రూ పాయలను మోసపోవడం జరి గింది. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరిగాయి అ ని, ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు.

# గ్రామాల్లో పడకేసిన అభివృద్ధి

**నిధులు లేవని చేతులెత్తేస్తున్న పంచాయతీ కార్యదర్శులు**

**వర్షాకాలంలో నూ తప్పని నీటి ఎద్దడి**

**వీధి లైట్లు లేక అంధకారం లో గ్రామాలు**

**రోడ్ల పైనే పారుతున్న మురికి నీరు**

**దిగ్నూర్ గ్రామంలో తాగునీరు లేక అల్లాడుతున్న గ్రామస్తులు**

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 10**

ఆదిలాబాద్ జిల్లా మారుమూ ల బజార్ హత్నూర్ మండలం లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృ ద్ధి పడకేసింది. అధికారుల నిర్ల క్ష్యం, అసమర్థ వల్ల గ్రామీణ ప్రాంతాలు కనీస సౌకర్యాలు, వసతులకు ప్రజలు దూరమవు తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గత ఏడాది న్నర కాలంగా పా ల కులు లేక పోవడం వల్ల అ భివృద్ధి పూర్తిగా పడకేసింది. మండలంలో అనేక గ్రామాలు సక్రమంగా వీధిలైట్లు లేక అంధ కారంలో మగ్గు తున్నాయి. స క్రమంగా డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడం వల్ల మురికి నీరురోడ్లు పైనే పారుతుంది. వర్షాకాలం లోనూ నీటి ఎద్దడి ఎదుర్కొం టున్నారంటే అతిశయోక్తి కా దు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం స్థానిక సంస్థలకు ఎన్నిక లు



నిర్వహించేందుకు వాయి దాలు వేస్తూ రావడం వల్ల గ్రా మాల్లో మరింత సమస్యలు పెరిగిపోతూనే ఉన్నాయి. అధి కారులు గ్రామ పాలన పై అంత గా దృష్టి సారించ లేక పోతు న్నారు. పంచాయతీ కార్యద ర్శులు నిధులు లేవని చేతులె త్తేస్తున్నారు. అంతోకొంత గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో కొన్ని అభివృద్ధి కార్యక్రమా లు సాగుతున్నాయి. మండ లంలోని దిగ్నూర్ గ్రామంలో త్రాగునీరు లేక ప్రజలు నేటికీ అల్లాడుతున్నారు. కనీసం విధి దీపాలు కూడా లేక అంధకారం లో మగ్గుతున్నారు. కనీసం డ్రై నేజీ వ్యవస్థ సక్రమంగా లేక పో వడం వల్ల గ్రామం లోని మురికి నీరు అంతా రోడ్డు పైనే పారు తూ వీధులన్నీ కంపు కొడుతు న్నాయి. సీజనల్ వ్యాధులు ప్ర బలే అవకాశాలు మెండుగా ఉ న్నాయి.

**సమస్యలు ఎవరూ పట్టించు కోవడం లేదు.**

బజార్ హత్నూర్ మండలం లోని దిగ్నూర్ గ్రామ ప్రజలు పలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి వెళ్ళి న విలేఖరులతో గ్రామస్తు లు కేదార్ నాగనాథ్, అందే ప్ర కాష్, కూరెల్లి రాజు, కూరెల్లి రాజమణి తదితరులు అధికా రుల నిర్ల క్ష్యం పై పలు ఆసక్తి కర విషయాలు చెప్పుకొచ్చా రు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గ్రామం లో నీటి స మస్య చాలా ఉందని, ఈ ఇ బ్బంది గత నాలుగు సంవత్స రాల నుండి ఎదుర్కొంటున్నా మని



వాపోయారు. కూలి నాలి చేసుకొని బతికే తాము నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడు తున్నామని అన్నారు. కనీసం వీధి దీపాలు లేవని, చీకట్లో కా లం వెళ్ళ దీస్తున్నామని, తమ గ్రామంలో కనీసం బోర్ వెల్ కూడా లేదని చెప్పారు. గ్రామ పంచాయితీ సిబ్బందిని ఎన్ని సార్లు అడిగినా ఎవరు పట్టిం చుకోవడం లేదని అన్నారు. ఇక నైనా అధికారులు తమ పై కనికరం చూపి తమ గ్రామంలో ఒక బోర్ వెల్ వేయించే లా కృ షి చేయాలని కోరారు. కనీసం డ్రైనేజీ ల పూడిక కూడా తీ యడం లేదని, శానిటేషన్ చే యడం లేదని, ఊరు మొత్తం చెత్త తో నిండి పోయిందని దుర్వాసన వెదజల్లుతుందని, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇ క నైనా గ్రామంలో ఉన్నటు వం టి సమస్యలను పరిష్కరించా లని కోరారు. తమ సమస్యలు పరిష్కారం కాకుంటే తాము క లెక్టరేట్ ను ముట్టడిస్తామని గ్రా మస్తులు హెచ్చరించారు. నిధులు లేక తల్లడిల్లుతున్నాం ..పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామ పంచాయతీ లో నిధులు లేక తల్ల డిల్లుతున్నామని, అ ప్పులు చేసి తాత్కాలిక సమ స్యలు పరిష్కరి స్తున్నామని దిగ్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక తెలిపారు. కనీసం షాపులలో వస్తువులు, సామాగ్రి ఉద్దెర ఇవ్వడం లేద ని, వ్యాపారులు తమను నమ్మ దం లేదని అన్నారు. గతంలో చేసిన పనుల బిల్లులు కూడా రావడం లేదని, జిల్లా కలెక్టర్ కు కలిసి విన్నవించడం జరిగిం దని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు అందరూ కలిసి స్వంత డబ్బు లు గ్రామ పంచాయతీ సమస్య ల కోసం ఖర్చు చేయ వద్దని ని ర్ణయం తీసుకోవడం జరిగింద ని అన్నారు. తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లాలో ని కార్యదర్శుల సంఘం ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ కు ఇటీవ ల వినతి పత్రం కూడా సమ ర్పించడం జరిగిందని పేర్కొ న్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలు వురు కాంగ్రెస్ కార్యకర్తలు

## గులాబీ కండువా కప్పి ఆహ్వా నించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్







ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)

నెరడిగొండ మండలంలోని కొర టికల్ గ్రామానికి చెందిన పలు వురు యువకులు, కాంగ్రెస్ పా ర్టీ కార్యకర్తలు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. సత్యపాల్, విజయ్, రాము, రమేష్, నితేష్ లతో పాటు పలువురు బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎ స్ పార్టీ లో చేరారు. ఈ సంద ర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ వారికి గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ జాధవ్ మాట్లాడు తూ రానున్నది ముమ్మాటికీ మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేన ని ఖచ్చితంగా అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అ న్నారు. ఈ కార్యక్రమంలో మం డల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ జహీర్, పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ సర్పంచ్ శ్రీను, ప్రతాప్, నెరడి గొండ మాజీ ఉప సర్పంచ్ దే వేందర్ రెడ్డి, మెర్సింగ్, రాజు, నజీర్ లతో పాటు నాయకు లు, పాల్గొన్నారు.

## కుంటాలలో వికసించిన విమలకర్ రెడ్డి, గ్రామీణ పేదలకు కార్పొరేట్ వైద్యం

కుంటాల,ఆగష్టు 10(ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లకు ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందని కిమ్స్ ,షన్ షైన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ విమల కర్ రెడ్డి అన్నారు. శనివారం కుంటాల మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.500 మంది రోగులను పరీక్షించి వివిధ రకాల టెస్ట్ లు ఉచితంగా చేశారు.అవసరమైన వైద్య సూచనలు చేశారు. అధునాతన పరికరాలతో టెస్ట్ లు చేశారు.అవసరమైన కేసులను హైదరాబాద్ కు రిపర్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పీ చెర్మెన్ జుట్టు అశోక్,డీ సీ బీ డైరెక్టర్ తురటి వెంకటేష్, సాయినాథ్ రెడ్డి,నాయకులు దేవిదాస్,మహేందర్,జుట్టు లక్ష్మణ్, అశోక్ రెడ్డి, జక్కుల గజేందర్,జుట్టు విజయ్,తోట రఘు, సబ్బిడి రాకేష్,జుట్టు చరణ్ తదితరులు పాల్గొన్నారు



# మాల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ మాని టరింగ్ కమిటీ సభ్యులకు స న్మానం




ఇచ్చోడ, ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)

ఇచ్చోడ మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం మండ ల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా అధికారుల చే నియమి తులైన జిల్లా ఎస్సీ ఎస్టీ యాక్ట్, మానిటరింగ్ కమిటీ సభ్యుల ను ఆదివారం సన్మానించారు. సభ్యులుగా నియమితులైన ఐంద్ల శశికాంత్, పుల్లడి శోభ లని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమా ముఖ్య అతిథు లుగా అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అ ధ్యక్షుడు అల్లూరి భూమన్న హాజరయ్యారు. ఈ సందర్భం గా ఐంద్ల శశికాంత్ మాట్లాడు తూ ప్రతీ రోజూ ఎక్కడో ఒక చోట ఎస్సీ, ఎస్టీ ల పై దాడు లు, దౌర్జన్యాలు, అన్యాయాలు జరుగుతునే ఉన్నాయని, జిల్లా లో వాటి నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని, జరుగు తున్న అన్యాయాలను, అక్ర మాలను కమిటీ దృష్టికి తీసు కురావాలని కోరారు. అంబే ద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూ రీ భూమన్న మాట్లాడుతూ గ తంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ 5 లక్షలకు బదులుగా ఎ స్సీ ఎస్టీ లకు రూ 6 లక్షలు ఇ స్తామని హామీ ఇచ్చారని,ఎస్సీ ఎస్టీ లో అత్యంత పేదలు ఉం టారు కాబట్టి వారికి రూ 5 లక్ష లతో ఇళ్ళు కట్టడం ఇబ్బంది అ వుతుందని అన్నారు. ఈ సం దర్భంగా వారికి రూ 6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సంఘాల ఐక్య పో రాట సమితి జిల్లా పక్షాన నిల బడి ఇచ్చిన హామీలను నెర వేర్చడానికి పోరాడుతామని, ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ లకు మం జూరైన ఇళ్లకు ఆరు లక్షల త క్షణమే ఇవ్వాలని కోరారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందిన భూ ము లను అన్యా క్రాంతంకు గురై ఎస్సీ ఎస్టీ భూముల్లో లేవట్లు గా మార్చి కబ్జాలు చేసి ఎస్సీ ఎస్టీ లను మభ్యపెట్టి అక్రమం గా భూముల్ని లాక్కుంటు న్నా రని, నిజమైన లబ్ధిదారులకు చెందేలా జిల్లా అధికారులు చ ర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు బాపు, రాజేశ్వర్, రమే ష్, రాకేష్, విట్టల్, క్రాంతి కు మార్, సంజీవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 13 లోపు రైతు భీమా నమోదు దరఖాస్తు చేసుకోవా లి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 10 (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని కొత్త పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు ఈ నెల 13వ తేదీ లో పు రైతు భీమా కు దరఖాస్తు చే యాలని జిల్లా వ్యవసాయ అ ధికారి శ్రీధర్ స్వామి సూచించా రు.2024-25 సంవత్సరం లో జూన్ 5వ తేదీ వరకు కొత్తగా పాస్‌బుక్ లు పొందిన రైతులు, రైతు భీమా పథకం 2025 పా లసీ సంవత్సరంలో చేరడానికి దరఖాస్తు అవసరమని తెలి పారు. జిల్లా లోని 21 మండ లాల 101 రైతు వేదికల్లో 202 5 సంవత్సరానికి గాను రైతు భీమా నమోదు కార్యక్రమాన్ని సంబంధిత వ్యవసాయ విస్తర ణ అధికారులు చేపడతారని తెలిపారు. ఇంతకు ముందు పాస్ బుక్ ఉన్న రైతు భీమా న మోదు చేసుకొని 18 నుండి59 సంవత్సరాల లోపు వయ స్సు గల పథక దారులు కూడా దర ఖాస్తు చేసుకోవచ్చుని పేర్కొ న్నారు.

# రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది

## పుంగర్ పూజలో టీపీసీసీ ఉ పాధ్యక్షురాలు ఆత్రం సుగుణ





ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని తన వ్యవసా య భూమిలో టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కుటుంబ సభ్యులతో కలిసి ఆదివాసి సంప్రదాయ పద్ధతి లో నిర్వహించే పుంగర్ పూజ (పూత పువ్వు పూజ)లో పా ల్గొన్నారు. శ్రావణ మాసంలో పంచభూతాలను పూజించే ఆచారంలో భాగంగా కొత్త పంటకు పూత రావటంతో ప్రత్యేక పూజ నిర్వహించారు. భూతల్లి దేవతను, నవధాన్యా లను పండించే తల్లిగా భావిం చి, పసిడి ఆవు, జంతువులు, పక్షులు, కీటకాలు సహ ప్రకృతి లోని ప్రతి జీవిని పోషించే రైతు శ్రమకు గౌరవం తెలియజేయ టానికే ఈ పూజా కార్యక్రమమ ని సుగుణక్క తెలిపారు. ఆది వాసి సంస్కృతి, ఆచారాలు మన మట్టిలో పుట్టినవే నని, ఇవి కేవలం పూజలు కాదు, ప్రకృతిని కాపాడే జీవన విధా నం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతు అభివృద్ధి కోసం కోసం, సంప్రదాయాల ప రిరక్షణ కోసం అహర్నిశలు కృ షి చేస్తుందని అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సు భిక్షంగా ఉంటుందని సుగుణ క్క స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో సుగుణక్క కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పా ల్గొన్నారు.

# సత్తనపల్లి పిఎసిఎస్ లో అక్రమాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్

ఖానాపూర్ రూలర్ ఆగష్టు 10 (ప్రజా జ్యోతి )

ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గతంలో పనిచేసిన సీఈవోలు అక్రమాలకు పాల్పడ్డారని సంఘం డైరెక్టర్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారని వీటిపై గత వారం రోజుల క్రితం జిల్లా త్రీ మెన్ కమిటీ విచారణ జరిపారు. వార్త పత్రికలో వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాదులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సొసైటీలో సుమారుగా రెండు కోట్ల మేర అక్రమాలు జరిగాయని, రైతు సంఘం డైరెక్టర్లు ఆధారాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ సకాలంలో విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకోవడంలో కాలయాపన చేయడంలో అంతర్యం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. గత, ప్రస్తుత చైర్మన్లు, సీఈఓ ల అవినీతిపై చర్యలు తీసుకోవాలని, రైతుల సొమ్మును రికవరీ చేస్తూ బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆడిటర్లు రికవరీకి రాసినప్పటికీ చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏమిటో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని ప్రకటనలో అన్నారు. ఈ సొసైటీ లో అక్రమాలు అడ్డుకట్ట వెయ్యాలంటే అవినీతి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తేనే ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉంటుందన్నారు ఇలాంటి బాధ్యత జిల్లా అధికార యంత్రాంగం పైనే ఉందని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు సునారికారి రాజేశ్ దుర్గం లింగన్నలు డిమాండ్ చేశారు



# కలవర పెడుతున్న పాఠశాలల ఉపాధ్యాయుల ప్రవర్తన

## అదిలాబాద్ జిల్లాలో విద్యాసం స్థలలో అసభ్య ప్రవర్తన సంఘ టనలపై చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉపాధ్యాయులకు సూచనలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వ పాఠశాలలో ఉపా ధ్యాయులు వ్యవహరిస్తున్న తీరు కలకలం రేపుతుంది. వి ద్యార్థినీల పట్ల ఉపాధ్యాయు లు వ్యవహరిస్తున్న తీరు అటు తల్లిదండ్రులను ఇటు అధికారు లను ఆందోళనకు గురిచేస్తుం ది. జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో రెండు సంఘటనలు చోటు చేసుకు న్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పందించా రు. విద్యార్థి నీల పట్ల అసభ్యం గా ప్రవర్తించిన ఉపాధ్యాయు లపై చర్యలకు ఆదేశిస్తూనే ప్ర స్తుతం పాఠశాలల్లో ఉపాధ్యా యులు అవలంబిస్తున్న తీరు పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షి షా తీవ్ర ఆసహనం వ్యక్తం చేస్తూ పలు సూచనలు జారీ చేశారు.అదిలాబాద్ జిల్లాలో రెండు వి ద్యాసంస్థలలో చోటు చేసుకు న్న బాలికలపై అసభ్య ప్రవర్తన లకు సంబంధించి జిల్లా పాలన యంత్రాంగం తక్షణ చర్యలు తీ సుకుంది.తాంసి మండల కేంద్ర ములోని జెడ్పీ హైస్కూల్ లో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థు ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ట్లు సమాచారం అందిన నేప థ్యంలో అతని పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. అది లాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లోని ఒక కోచ్ విద్యార్థిని పై అసభ్యం గా ప్రవర్తించాడని బాధిత వి ద్యార్థి తల్లి ఫిర్యాదు చేసింది. విచారణ అనంతరం, ఆ కోచ్‌పై కూడా పోక్సో చట్టం ప్రకారం కే సు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ దాఖలైంది.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి ) స్పోర్ట్స్ స్కూల్ ఘటన పై విచారణ జరిపి టెర్మి నేట్ చేయాల్సింది గా ఆదేశా లు జారీ చేశారు. తాంసి పా ఠ శాల ఉపాధ్యాడిపై శాఖ పర మైన చర్యలు చేపట్టాలని ఆ దేశాలు జారీ చేసింది.

తీసుకున్న చర్యలు

తాంసి హై స్కూల్ ఉపాధ్యా యుడిని తాత్కాలికంగా స స్పెండ్ చేశారు.స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌ను ఉద్యోగం నుండి తొల గించారు.ఉపాధ్యాయులు పాటించ వ లసిన ప్రవర్తనా నియమాలు (పోక్సో చట్టం ప్రకారం)

వృత్తిపరమైన హద్దులు:

అవసరం లేని శారీరక స్పర్శ చేయరాదు.వ్యక్తిగత సమా చారం పంచు కోవద్దు (ఫోన్ నంబర్, సోషల్ మీడియా లింకులు).

పారదర్శక వ్యవహారం:

పిల్లలతో ఒంటరిగా మూసి వే సిన గదిలో ఉండకూడదు.పాఠశాల ఆమోదించిన క మ్యూనికేషన్ మార్గాలకే పరి మితంగా ఉండాలి.

గౌరవప్రదమైన భాష:

అసభ్య వ్యాఖ్యలు, లైంగిక జో కులు, హావభావాలు వాడ రా దు.దుస్తులు, శరీరం గురించి వ్యాఖ్యానించరాదు.

లింగసామ్య ప్రవర్తన:

విద్యార్థుల వ్యక్తిగత, సాం స్కృ తిక పరిమితులకు గౌరవం ఇ వ్వాలి.సురక్షిత ఫిర్యాదు వాతావర ణం:

విద్యార్థులు భయపడకుండా ఫిర్యాదు చేయగల వాతావర ణం కల్పించాలి.అన్ని ఫిర్యాదు లను నిష్పక్షపాతంగా పరిశీ లించి, అవసరమైతే ఫోక్సో క మిటీకి నివేదించాలి.

పాఠశాల వెలుపల జాగ్రత్తలు:

విద్యార్థుల ఫోటోలు/వీడియో లు వ్యక్తిగత మొబైల్ లో భద్ర పరచరాదు.

అవగాహన శిక్షణ:

ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఫోక్సో చట్టంపై శిక్షణ పొందా లి.ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టరీత్యా శిక్షార్హం కావ చ్చు నని కలెక్టర్ తెలిపారు.

# బిజెపి కార్యకర్తలు ప్రజల సమ స్యల పరిష్కారంలో ముందుం డాలి

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)**

ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి బిజె పి కార్యకర్తలు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం నూతన సాత్నాల మండల కేం ద్రంలో బీజేపీ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హా జరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పలువురు గ్రామస్తులు ఆయన సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం అక్కడ ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ఎ మ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ



కార్యకర్తలకు వేదికగా నూత నంగా ఏర్పడిన మండలంలో కార్యాలయాన్ని ఏర్పాటు చే యడం జరిగిందన్నారు. అసెం బ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజె పిని ఎలా ఆదరించారు అలాగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూ డా పార్టీని ఆదరించాలని కోరా రు. కార్యకర్తలు కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్య లను తెలుసుకుంటూ పరిష్కా ర దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కరుణాకర్ రెడ్డి అశోక్ రెడ్డి అస్తక్ సుభాష్. పోతారాజు రమేష్, సురేష్, పంద్రం రాము, రాథోడ్ రోహిదా స్, కుంచాల మహేందర్, సం తోష్, దొడ అశోక్, తిరుపతి, రేణుక బాయి, అంబరావ్, వెం కటి, రాము, సంతోష్,వసంత్, సురేష్ తదితరులు పాల్గొన్నా రు.



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో మంత్రి జూపల్లి జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్ర జాసేవాభవన్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, ప ర్యాటక శాఖ, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి





మంత్రి జూ పల్లి కృష్ణారావు జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించా రు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రె స్ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకున్నారు. హ్యాపీ బర్త్ డే కృష్ణారావ్ అన్నా అంటూ అంతా ఒకేసారి గళమె త్తి మంత్రికి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ మాట్లాడుతూ ఎమ్మె ల్యేగా, మంత్రిగా జూపల్లి కృష్ణా రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్ర త్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎనలేని సేవలందించారని కొని యాడారు. ఆయనలాంటి అనుభవజ్ఞులు జిల్లా ఇంచార్జి మంత్రిగా రావడం అదృష్టమ న్నారు. ఆయన నేతృత్వంలో తన ఆదేశాలకనుగుణంగా కలి సి పనిచేస్తామని పార్టీని మరిం త బలోపేతం చేసి స్థానిక ఎ న్నికల్లో సత్తాచాటుతామన్నా రు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీ యూసీ జిల్లా అధ్యక్షులు ము నిగెల నర్సింగ్ , నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, బండి దేవి దాస్ చారి, దొగ్గలి రాజేశ్వర్, సందానర్సింగ్, మహ్మద్ రఫీ ఖ్, అజయ్, రాంరెడ్డి, అతిక్ ఉ ర్ రహమాన్, అయాస్, మో హిన్, అల్లాబకష్, శ్రీలేఖ, జుబే దా, తదితరులు పాల్గొన్నారు.

# గోమాత హిందూ మతంలో ఎంతోపవిత్రమైనది

## గోమాతకు బెల్లం శనగల ప్రసాదం పెట్టిన భక్తులు

**కాసిపేట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**

గోమాత (ఆవు) భారతీయ సంస్కృతిలో ఎంతో పవిత్రమైనదిగా శుభప్రదంగా పరిగణించబడుతుంది. గోమాతను మాతృదేవతతో సమానంగా పూజిస్తారు. దీని పాలు, మూత్రం, పేడ అన్నీ పవిత్రమైనవిగా భావిస్తారు. గోమాతను పూజించడం, గోవుకు సంబంధించిన సేవల చేయడం వలన ఎన్నో పుణ్యఫలాలు, ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలుగుతాయని నమ్ముతారు. గోమాతను పూజించడం, గోవును సంరక్షించడం మన సంస్కృతిలో ఒక భాగం. గోమాతను పూజించడం ద్వారా అనేక ఆధ్యాత్మిక, ఆరోగ్యపరమైన ప్రయోజనాలు పొందవచ్చని ప్రజలు బలంగా నమ్ముతారు, శ్రావణం మాసం సందర్భంగా ఆదివారం కాసిపేట మండలంలోని దేవాపూర్ లో 30 (ఆవులకు) గోమాతలకు బెల్లం, శనగలు కలిపి ప్రసాదం గా పెట్టారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గోమాత (ఆవు) హిందూ మతంలో ఎంతో పవిత్రమైనదిగా, తల్లితో సమానంగా పూజలందుకుంటుంది. అని గోమాత విశిష్టతను ఆధ్యాత్మిక గ్రంథాలలో ఎంతో గొప్పగా వివరించారు. అని అన్నారు గోమాతను దేవతగా భావించి పూజించడం భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని. ఆవు పాలు, మూత్రం, పేడ అన్నీ పవిత్రమైనవిగా పరిగణిస్తారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో గోమాత భక్తులు ఆదిత్య సింగ్ విఠల్ కొల్లేటి శ్రీనివాస్ ప్రమోద్ సింగ్ బకెష్ సింగ్ ఎల%శీ%. రాజ్ కుమార్ రఘు విర్ సింగ్ బిజెజ్ యాదవ్ సంజీవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు



# డోనాల్డ్ ట్రంప్ భారతదేశ వృద్ధినిఅంగీకరించలేకపోతున్నారు : కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్

**భోపాల్,**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మీద భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ వృద్ధిని ట్రంప్ అంగీకరించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇవాళ మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో ఒక కార్యక్రమానికి హాజరైన రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ పై ట్రంప్ విధించిన అధిక సుంకాలను మంత్రి తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ శక్తులు భారతదేశ వేగవంతమైన వృద్ధిని చూసి అసూయపడుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ మీద సూటిగా చేసిన విమర్శలలో రాజ్ నాథ్ సింగ్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు 'సబ్కే బాస్'(అందరికీ మేమే బాస్) అనే పదప్రయోగం చేశారు. అందరికీ మేమే బాస్ అనుకునే వాళ్లకి భారత వృద్ధి నచ్చలేదన్నారు. తన సందేశాన్ని అత్యంత దృఢంగా, పూర్తి స్పష్టంగా చెప్పేశారు రాజ్ నాథ్ సింగ్. భారతదేశం సూపర్ పవర్ గా మారకుండా ఎవరూ ఆపలేరని తేల్చి చెప్పారు. 'కొంతమంది భారతదేశం పురోగతిని అంగీకరించలేకపోతున్నారు. వారు దానిని పాజిటివ్‌గా తీసుకోవడం లేదు. భారతదేశం ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోంది? అని మదనపడుతున్నారు. ' మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడు వాటిని మరింత ఖరీదైనదిగా చేయడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఆయన అన్నారు. భారతదేశంలో తయారు చేసిన ఉత్పత్తులను ఖరీదైనవిగా చేయడం ద్వారా, ఇతర దేశాలు వాటిని దూరం చేసే ప్రయత్నంగా అమెరికా ట్రేడ్ టారిఫ్స్ ను అభివర్ణించారు మంత్రి రాజ్ నాథ్. కానీ భారతదేశం అభివృద్ధి చెందుతున్న వేగం చూస్తే, ఏ ప్రపంచ శక్తి కూడా మనం సూపర్ పవర్ గా మారకుండా ఆపలేవు. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు అమెరికా, భారతదేశంపై 50% సుంకాలు, జరిమానాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ చర్యను భారత ప్రభుత్వం 'అన్యాయం.. అసమంజసం' అని వ్యాఖ్యానించింది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ ఉదయం మధ్యప్రదేశ్ లోని రైసెన్ జిల్లాలో ఉమారియా గ్రామంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (%దీజుమీ%) 'బ్రహ్మ' రైల్ హబ్ ఫర్ మాన్యుఫ్యాక్చరింగ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఆపరేషన్ సిందూర్, 'ఆత్మనిర్భర్' లేదా స్వావలంబనగా మారడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కూడా మంత్రి ప్రస్తావించారు.

# చిన్న పట్టణాలకూ ఐటీ...

**కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్**

**ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన**

**చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన**

**కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం**

**స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం**

**హైద్రాబాద్**

చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు.ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది. టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థా యిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార సంస్థకు ఇరకాటం!

**అమెరికాకు షాకిచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్**

**సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడికి 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకం**

**రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధంలో మరణించాడని ప్రకటన**

**ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్‌కు పతకాన్ని అందజేత**

**ఇది పుతిన్ మైండ్‌గేమ్ అని భావిస్తున్న విశ్లేషకులు**

**యువకుడికి మానసిక సమస్యలున్నాయని తెలిపిన సీఐఏ**

అంతర్జాతీయ రాజకీయాల్లో తనదైన శైలితో ప్రత్యర్థులకు చుక్కలు చూపే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, తాజాగా అమెరికాను ఇరుకునపెట్టేలా సంచలన ఎత్తుగడ వేశారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌నే లక్ష్యంగా చేసుకుని ఆయన ఆడిన మైండ్‌గేమ్‌తో వాషింగ్టన్ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున ప్రత్యేక దూతగా క్రెమ్లిన్‌కు వచ్చిన స్టీవ్ విట్కాఫ్‌తో సమావేశమైన పుతిన్, ఓ అనూహ్య బహుమతిని ఆయన చేతికి అందించి కలకలం రేపారు.అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ జూలియన్ గల్లినా కుమారుడైన మైఖెల్ గ్లోస్‌కు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకాన్ని బహూకరిస్తున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతూ మైఖెల్ వీరమరణం పొందాడని, ఆయన ధైర్యసాహసాలకు గుర్తుగా ఈ పతకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ పతకాన్ని జూలియన్‌కు చేరవేయాలని విట్కాఫ్‌ను పుతిన్ కోరారు. ఈ చర్యతో అమెరికా గూఢచార వర్గాల్లోనే అనుమానాలు రేకెత్తించాలని, అమెరికాను ఆత్మరక్షణలోకి నెట్టాలని పుతిన్ ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటన వెనుక పుతిన్ ఉద్దేశం అమెరికా సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడు రష్యా పక్షాన యుద్ధంలో పాల్గొన్నాడనే ప్రశ్నలను లేవనెత్తడమేనని నిపుణులు అనుమానిస్తున్నారుమైఖెల్ గ్లోస్ గతంలో సోషల్ మీడియాలో రష్యాకు మద్దతుగా పోస్టులు పెట్టాడని, మాస్కోలో ఉన్న చిత్రాలు కూడా బయటకు వచ్చాయని సమా చారం. అతడు 2024 ఏప్రిల్‌లో తూర్పు ఐరోపాలో మరణించినట్లు వార్తలొచ్చాయి. మైఖెల్ మృతదేహం అమెరికాకు చేరిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో సీఐఏ ఓ ప్రకటన విడుదల చేసింది. మైఖెల్ మరణానికి, జాతీయ భద్రతకు ఎలాంటి సంబంధం లేదని, అతడు కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడని ఆ ప్రకటనలో పేర్కొంది. పుతిన్ ఇచ్చిన పతకాన్ని విట్కాఫ్ స్వీకరించారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై అటు రష్యా గానీ, ఇటు అమెరికా, సీఐఏ లేదా విట్కాఫ్ వర్గాలు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. కేవలం అమెరికాను రెచ్చగొట్టేందుకే పుతిన్ ఈ చర్యకు పాల్పడ్డారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇంకెన్నాళ్లు కిలికిలి రోడ్డు

## అంతరించిన మనుషులు దిగొచ్చిన ఖిరిడీ రోడ్డు మారే మార్గం లేదా

## ఆకలైతే.. అన్నం ఉంది పానం బాగోలేక పోతే సరైన రోడ్డు లేక తిన్న అన్నం అరగక ముందే చస్తున్నాం

## అలలు అలా అలసిపోయిన మనసుల గుండెల్లో ఇంకెన్నాళ్లు కన్నీటి గాథలు

**ఆసిఫాబాద్: ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)**

ఎన్నో ఏండ్లుగా ఖిరిడీ గ్రామానికి రహదారి రోడ్డు లేక గ్రామస్తులు అనేక ఏండ్లుగా తిప్పలు పడుతున్న ఆ గ్రామానికి రోడ్డు మాత్రం చనిపోయిన మనుషులు దిగొచ్చిన ఖిరిడీ రోడ్డు మారే మార్గం లేదా అనే సందేహం అక్కర్లేదు అనిపిస్తుంది.వర్షాలు వస్తే ఆ గ్రామ రహదారిపై బర్రెలు పొందేలా రహదారి అందం ఉంటుందని గ్రామస్తులన్నారు.ఈ గ్రామం ఖిరిడీ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల లోపే ఉంటుంది.. జిల్లాలో అతి పెద్ద గ్రామ పంచాయతీగా కొనసాగన ఘనత ఉంది.ఖిరిడీ పంచాయతీ నుంచి కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కొన్ని గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి.అవి మారాయి.తప్పితే ఈ ఖిరిడీ గ్రామ రోడ్డు మాత్రం మారట్లేదు అంటున్నారు. గ్రామస్తులు. నిత్యం వివిధ పనుల కోసం జిల్లా కేంద్రానికి వచ్చి పోతుంటారు.గ్రామ ప్రజలు అలాంటి ఆ ఖిరిడీ గ్రామానికి రోడ్డు సక్రమంగా లేక ఏండ్లుగా అవస్థల్లోనే నరక ప్రయాణం చేస్తుంటారు. ఆ గ్రామ ప్రజలు. గతంలో కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసిన,కలెక్టర్ ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చలేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు..ఈ ఖిరిడీ గ్రామ పక్కనే ఉన్న గూడెంలకు వెళ్లాలంటే వంతెన లేదని దీంతో వానాకాలం వస్తే.. ఎడ్లబండ్లే ప్రధానంగా దిక్కవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డు, వంతెన నిర్మాణ ప్రతిపాదనలకు ఇలా ఏవైనా అన్ని కాగితాలకే పరిమితమని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖిరిడీ గ్రామానికి ప్రభుత్వాలు మారిన, నాయకులు మారిన గ్రామంలో పుట్టిపేరిగిన అంతరించి పోయిన కాలం చలించిన గ్రామస్థులు తిరిగొచ్చిన ఇప్పటికీ రోడ్డు కాలేదని అవుతుందో లేదోనని గ్రామస్థులు మండిపడుతున్నారు.

## మస్తూ గున్నవా కాకా..ఈ సారి నన్ను గెలిపియ్ నీ బతుకు నీ గ్రామ రోడ్డుని మార్చేస్తా

ఎన్నికలు ఉన్నప్పుడే నాయకులు వచ్చి మస్తూ గున్నవా కాకా..ఈ సారి నన్ను గెలిపియ్ నీ బతుకు నీ గ్రామ రోడ్డుని మార్చేస్తా.. ఖిరిడీ గ్రామానికి రోడ్డు వేస్తాం.. అని హామీ ఇచ్చి వెళ్లి పోతురని ఓట్లు ముగిశాక పట్టించుకున్న పాపాన పోవటం లేదని గ్రామానికి రోడ్డు ఏమో కానీ కనీసం గెలిచకా గ్రామానికి రారని గ్రామ ప్రజలు ఆరోపించారు.ఖిరిడీ గ్రామం పరిస్థితి గోసను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ కొందరు గ్రామస్తులు కన్నీళ్లు సైతం పడుతున్నారు. గ్రామ పంచాయతీ పెద్దది. జనాభా రీత్యా ఎక్కువగానే ఉందని, గ్రామ పంచాయతీల పునర్విభజనలో పంచాయితీలుగా విభజించారు. ఖిరిడీ గ్రామానికి ఇప్పటి వరకు రోడ్డు సౌకర్యం లేదు. వేలాది మంది వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రమైన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు నిరంతరం నిత్యం రావాలంటే రోడ్డులేక తీవ్రస్థాయిలో అవస్థలు తప్పకతిప్పలు పడుతున్నారు. వర్షాకాలం వస్తే ఎడ్ల బండ్లు దిక్కవుతున్నాయని తెలిపారు.గతంలో గ్రామానికి రోడ్డు కావాలని గ్రామస్తులు కలెక్టరేట్ వరకు 15 కి.మి. పాదయాత్రగా తరలి వెళ్లినట్లు తెలిపారు.గతంలో జిల్లా కలెక్టరుకు మొరపెట్టుకంటే గ్రామానికి రోడ్డు మంజూరుకు హామీ ఇచ్చారని, అది ఇప్పటి వరకు ప్రతిపాదనలు కాగితాలు అంటూ ఆరోపించారు.

ఖిరిడీకి ఏండ్లుగా రోడ్డు నిర్మాణం కలగానే మిగిలుతుంది ఖిరిడీ గ్రామానికి ఏండ్లుగా రోడ్డు నిర్మాణం కలగానే మిగులుతుందని గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతం అవుతున్నారు.ఖిరిడీ గ్రామానికి అనుసంధానం ఉన్న లింబుగూడా, భీమ్ గూడ, గోంగూడ,ఇతర గ్రామ వాసులు ఖిరిడీ గ్రామ మీదుగా జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ కు వెళ్లాల్సి ఉంటుందన్నారు.మరో జన్మ ఎత్తుకుని పుట్టిన్నట్లు నరకంగా ఉంటుంది. గూడెంలకు ఖిరిడీకి మధ్య ఒక వాగు ప్రవహిస్తోందని,వాగుపై వంతెన లేకపోవటంతో ప్రతి ఏటా వచ్చే వర్షాకాలంలో వాగు దాటడం మరో జన్మ ఎత్తుకుని పుట్టిన్నట్లు ఉంటుందన్నారు. గుండె బరువైన ప్రాణాలు కోల్పోతే బాగుండని ఇదేందీ గోస అని ఒక్కోసారి అనిపిస్తుందని, కష్టంగా ఉంటుందన్నారు. వర్షాలు వస్తే..వర్షాలు భారీగా వస్తే వాగు ప్రవహిస్తే గూడెంలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, చాలా మంది సకాలంలో వైద్యం అందక చనిపోయారని ఆరోపించారు.




## అత్యవసర మైతే ప్రాణాలు పోతున్నాయి.. అయ్యా చూడండి

గతంలో పాముకాటుతో ఓ గిరిజన మహిళ చనిపోయిందని, వర్షాకాలంలో అత్యవసరమైతే అటోలు, ఇతర వాహనాలు, అంబులెన్స్ ఇవేవీ కూడా వచ్చే పరిస్థితి ఉండదని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, ప్రమాద బాధితులు ఆరోపిస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో మూగ ప్రాణులయిన ఎడ్లబండ్లపైనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉదృతంగా ప్రవహిస్తున్న వాగుని దాటుకుని వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇక వాగు దాటినంకా ఖిరిడీ గ్రామ నుంచి రోడ్డు



సరిగా లేక తీవ్ర నానా తంటాలు పడాల్సి పడుతూ లేస్తూ లేస్తూ పడుతూ అవస్థలు పడుతున్నామని,గ్రామస్తులు చెబుతున్నారు.చేను పనులకు వెళ్లాలంటే అదే గోస ప్రాణాలు బాగోలేక పోతే అదే గోస.గ్రామంలో పొలాలకు వెళ్లాలన్నా..ప్రాణాలు బాగోలేక వెల్లలన్నా.. వాగు దాటేందుకు అనేక సమస్యలతో కూడిన తిప్పలు ఉంటాయని, ఇవి ఏ సంవత్సరం వచ్చిన ప్రభుత్వాలు మారిన తప్పడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఎవరచ్చిన ఫలితం లేకుండా పోతుందని గ్రామస్తులు అలసి పోయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే అవే పరిస్థితులు ఉన్నాయ్. ఇప్పటికి అవే పరిస్థితులు ఉన్నాయని, సకాలంలో వైద్యం,ఇతర సౌకర్యాలు అందక అందక జీవి విడువాల్సిన దుస్థితి ఉంటుందని, రోడ్డు, వంతెన నిర్మించేందుకు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఆగస్టు 15 తారీకు వస్తే స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు

స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న ఖిరిడీకి రోడ్డు మాత్రం మంజూరు కావడం కాలేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ అన్నారు.యుగాలు మారిన తరాలు మారిన పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన ఖిరిడీకి రోడ్డు మాత్రం అవ్వడం లేదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రోడ్డు మంజూరు అవుతుందేమో అని గ్రామ ప్రజలు కోరుతున్నారన్నారు. ఖిరిడీ గ్రామంలో ప్రజలు రోడ్డు సమస్యతో అనేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఆగస్టు 15 తారీకు వస్తే స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతుందని, యుగాలు మారాయి, తరాలు మారాయి, పాలకులు మారారు, ప్రభుత్వాలు మారాయి. ఖిరిడీ ప్రజల తలరాతలు రోడ్డు సమస్య మారలేదన్నారు. అనేక సందర్భంలో అధికారులకు కలెక్టర్లకు పాలన ప్రజాప్రతినిధులకు వినతిపత్రం ద్వారా విన్నవించిన పాదయాత్రలు చేసిన పట్టించుకునే నాథుడే లేకపాయేనన్నారు. గత ప్రభుత్వాలు చేయలేదు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గెలిస్తే ఖిరిడీ ప్రజల సమస్యలు మారుతాయని గ్రామస్తులు ఆశ పడుతున్నారని తెలిపారు. 1.5 కిలోమీటర్ల దూరం రోడ్డు గ్రామానికి ఆనుకొని ఉంటుందని, అందులో ఒక పెద్ద ఒర్రె వస్తుందని అధిక వర్షాలు వస్తే కనీసం అంబులెన్స్ కూడా పోనీ పరిస్థితి ఉందని, ఒర్రె ఉప్పొంగిపోతుంది, వంతెన లేక రైతుల పొలాల్లో పంట నష్టం జరుగుతుంది, ఇంత సమస్య ఉన్న ప్రజాప్రతినిధులు పాలకులు పట్టించుకోవడం లేదని,గ్రామ ప్రజల ఓట్లు అవసరానికి మాత్రం అడుగుతారని విమర్శించారు.

## ఓడ్డెక్కే వరకు ఓడ మల్లన్న ఒడ్డు దిగాక బోడ మల్లన్న

ఓడ్డెక్కే వరకు ఓడ మల్లన్న ఒడ్డు దిగాక బోడ మల్లన్న అన్నట్టు పాలకుల పనితీరు ఉందని, దానికి తోడు జిల్లా అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వర్షాకాలం రోడ్డు మొత్తం బుడదమయంతో నిండి గుంతలలో నీరు చేరి ప్రజలు వెళ్లడానికి ప్రయాణం చేయడానికి తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ అధికారి మండల పరిషత్తు అధికారులు జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గెలిచిన పాలకులు గ్రామ దరిదాపుల్లో కూడా రావడం లేదని ఆరోపించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామ ప్రజలు వారికి సరైన బుద్ధి చెబుతారని తెలిపారు. గ్రామానికి రోడ్డు నిర్మాణం చేయకుంటే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ హెచ్చరిస్తోందని పేర్కొన్నారు.